# మెలకువగానుండుడి

## Be Alert

**పాఠ్యోద్దేశము** : సాధన, సాంఘిక అంగీకారము మరియు భద్రత కొరకైన మన సహజ కోరికలను తృప్తిపరచుట కొరకైన ప్రస్తుత మన కార్యక్రమము తీర్పు దినము నందు అంగీకరించబడినట్లయిన, ఈ సహజ కోరికలను తృప్తిపరచు నిత్యత్వపు కార్యక్రమముతో మనము బహుమతి ప్రధానము చేయబడుదుమని చూపించుట.

**లేఖనభాగము** : మత్తయి 24:42-45; మార్కు 13:33-37; లూకా 12:35-48; 21:34-36.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

స్థలము, సందర్భము, కాలము మరియు శ్రోతల కొరకు లూకా 12:35-48 మినహాయించి నాల్గవభాగము నందలి రెండవపాఠమును చూడుము. ఈ ఉపమానము యేసుచే తొలి నాళ్ళలో చెప్పబడినప్పటికి, మన పాఠ్యాంశమునందలి ఇతర ఉపమానములయందు పేర్కొనబడెను. ఉద్దేశము మరింత ఖచ్చితముగా భవిష్యత్తులో సంఘమును నడిపించు అపొస్తలులచే మరియు ఇతరులచే నిర్దేశించబడెను. పేతురు ఈలాగున అడిగెను, "ప్రభువా, ఈ ఉపమానము మాతోనే చెప్పుచున్నావా అందరితోను చెప్పుచున్నావా?" (లూకా 12:41). యేసు యొక్క ఉద్దేశము శిష్యులను ప్రోత్సహించుటయై యుండవచ్చును. యేసు దాసులైన మంచి గృహనిర్వాహకులను శ్లాఘించెను మరియు ఆయన తిరిగి వచ్చునప్పుడు యజమానునిచే వారు సేవించబడుదురని ఆయన వారికి వాగ్దానము చేసెను. ఈ వాగ్దానమునందు యేసు విశ్వాసముగల క్రైస్తవుని గత జీవితము యొక్క తీర్పును గూర్చి కొద్దిగా పేర్కొనెను. ఈ ఉపమానమునందు యేసు చేర్చిన మరొక భావన "శిక్షల(దెబ్బల)స్థాయి" (degree of lashes)ని గూర్చిన భావన. మిగిలిన ఉపమానములలో ఇది పేర్కొనబడలేదు.

మిగిలిన ఉపమానముల యొక్క ఉద్దేశము : యేసు యొక్క రాకడ సమయమును మర్మముగా దేవుడు వుంచెనను వాస్తవముపై ఆధారపడి, ప్రతిదినము సిద్ధముగా మనము వుండవలెనను రీతిలో జీవించుటను యేసు కోరుచుండెను. అందుచేత, ఆయన యొక్క ఉద్దేశము మనము మెలకువగా నుండవలెను.

## ఉపోద్ఘాతము

మన పాఠ్యభాగమునందు అనేక ఉపమానములు కలవు. ఈ పాఠమునందలి ఈ ఉపమానముల నుండి గమనించదగు నాలుగు అంశములు కలవు. మొదటిది, యేసు తిరిగి వచ్చునప్పుడు విశ్వాసియైన ప్రభువుయొక్క దాసుడు సేవచేయబడునని ఆశించుట. రెండవదిగా, యేసు ఎప్పుడు వచ్చునో ఎవ్వరూ యెరుగరు. మూడవ అంశము విశ్వాసముగల గృహనిర్వాహకుని కొరకు బహుమతి ప్రధానము చేయుదినము తీర్పుదినమైయున్నది. చివరి అంశము, "అనేక మరియు కొద్ది దెబ్బలు" అనగా యేసు యొక్క ఉద్దేశము యేమిటో మనము గమనింతుము.

ఈ పాఠము యొక్క ఉద్దేశము స్పష్టముచేయుట కొరకు, ఈ గ్రంథకర్తచే రచించ బడిన, దేవుని రాజ్యము, మొదటి భాగము, రెండవ పాఠము, ఉపోద్ఘాతము, పుట సంఖ్య 25-26 నుండి క్రింద పేర్కొనునది తీసుకొనబడెను.

"బోధకులు, సువార్తికులు, యేసు మన పాపముల కొరకై చనిపోయెనని బలముగా ప్రకటించుదురు గాని, దేవుని రాజ్యములో ఆయనను జీవపు బోధకుడుగా (teacher of life) ఎల్లప్పుడూ ప్రకటించము."

ఈ వరుస క్రమము పాఠములో, మన జీవితమును మరియు మతమును ఒకే అర (భాగము, channel)లో నుంచుటకు ప్రయత్నించెదము. దేవుడు మనలను ఎందుకు, ఎట్లు సృజించెనో అనువాటితో మనము ప్రారంభించుదము. వాస్తవమునకు మనము క్రైస్తవ మతమును ప్రకటిస్తూనే, ఈ ప్రశ్నలకు జవాబును చెప్పుదుము. దేవుడు మనలను సృష్టించిన రీతిలోనే, దేవుడు మరియు సాతాను, మనతో వ్యవహరించుదురని మనము జ్ఞాపకముంచుకొనవలెను. మనము కూడా ఆలాగే వ్యవహరించవలెను.

క్రైస్తవ బోధకులు, ఎప్పుడైతే నిజ జీవిత అంశమును గూర్చి బోధించుట ప్రారంభింతురో, మనుష్యులు, అతడు లేదా ఆమె, మతము నుండి మానసిక శాస్త్రము వైపు మళ్ళినారని తరచుగా అందురు. మానవాళి ఎందుకు, ఎట్లు సృజించబడిరో అనునది వాస్తవమునకు బైబిలు అంశములని చూపుటకే, ఈ క్రింది లేఖనములు యివ్వబడినవి.

1. ఎందుకు? రోమా 8:28-30; ఎఫెసీ. 1:3-6; హెబ్రీ. 2:10.
2. ఎట్లు? ఆది. 2:7; ప్రసంగి 12:7; 2 కొరింథీ. 4:16.
3. సహజ కోరికలు
   (అ) లైంగిక వాంఛ : 1 కొరింథీ. 7:1-5
   (ఆ) ఆకలి : మత్తయి 6:25-34
   (ఇ) సాంఘిక అంగీకారము : 2 కొరింథీ. 13:14; 1 యోహాను 1:3-7; 1 పేతురు 1:22-25.
   (ఈ) సాధన : 1 యోహాను 3:1; రోమా 5:3-5; ఎఫెసీ. 2:11-13.
   (ఉ) భద్రత : హెబ్రీ. 12:26-29; 2 పేతురు 3:9-13; 1 కొరింథీ.15:32-52.

ముగింపు.

## పాఠము

మొదటి అంశము: యేసు మరల వచ్చునప్పుడు విశ్వాసముగల ప్రభువు యొక్క దాసుడు ఉపచారము చేయబడునని ఆశించును.

*ప్రభువు వచ్చి యే దాసులు మెలకువగా ఉండుట కనుగొనునో ఆ దాసులు ధన్యులు అతడు నడుము కట్టుకొని వారిని భోజనపంక్తిని కూర్చుండబెట్టి, తానే వచ్చి వారికి ఉపచారము చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. లూకా 12:37*

"ధన్యులు" అను పదమును మత్తయి 5:1-12 వచనములయందు యేసుచే పలుమారులు ఉపయోగించబడిన అదే గ్రీకు పదము నుండి అనువదించబడెను. అనగా దాని అర్థము "ఆనందముగా నుండువాడని ఒక వ్యక్తిని పేర్కొనుట." ఇక్కడ ఒక ఆలోచన యేమిటనగా యేసు తిరిగి వచ్చునప్పుడు మనకొరకు ఒకటి చేయును, అది మనలను తృప్తిపరచును. సంతోష మనునది తృప్తి యొక్క ఫలితమైయున్నది, లేదా తృప్తిపరచబడుదుమను నిరీక్షణను కలిగివుండుట యొక్క ఫలితము. మనము ఈ చర్చను ఈ పాఠమునందలి తరువాతి భాగమునందు చేపట్టుదము.

రెండవ అంశము: యేమిటనగా యేసు ఎప్పుడు తిరిగి వచ్చునో ఎవ్వరు యెరుగరు.

*దొంగ యే గడియను వచ్చునో యింటి యజమానునికి తెలిసినయెడల అతడు మెల కువగా ఉండి, తన యింటికి కన్నము వేయనియ్యడని తెలిసికొనుడి. లూకా 12:39.*

కొందరు మతశాఖల ప్రజలు యేసురాకడ సమయమును నిర్థేశించుటకు నిశ్చయించుకొనునట్లు అనిపించును. యేసు ఎప్పుడు వచ్చునో మనము తెలసికొన వలెనని దేవుడు కోరుటలేదు (1 థెస్స. 5:1-3). కారణమేమైయున్నదనగా, పైన పేర్కొన్న లేఖనము చెప్పినట్లుగానే మనము ఆదినము కొరకు సిద్ధపడిపోదుము. ఇంటి యజమానుడు దొంగ, బుధవారం నాడు అర్థరాత్రి గం.1.00కు వచ్చునని యెరిగి నట్లయిన, అతడు ఆ గడియకొరకు సిద్ధపడి వుండును. ఆయన యెరుగకపోయి నట్లయితే, ఎప్పుడూ సిద్ధముగా ఉండును. క్రైస్తవులు సిద్ధముగా నుండు స్థితిలో జీవించవలెనని దేవుడు కోరుచున్నాడు. ఈ భావన తీర్పుదినము యొక్క విల క్షణతను తెలియజేయుచున్నది - ప్రతిదినము ఆ దినమైయున్నది.

ఉపోద్ఘాతము నుండి తీసుకొనబడిన భాగమునందు చెప్పినట్లుగా అనేక అతి బలమైన సహజకోరికలతో దేవుడు మనలను సృజించెను. మనము ఈ సహజ కోరికలను తృప్తిపరచుకొనుటకు ఎంచుకొన్న కార్యక్రమముపై మన సంతోషము ఆధారపడి యుండును. వాటిని తృప్తిపరచుకొనుట కొరకైన మార్గమును దేవుడు మనకు తెలియ జేసెను, మరియు అందుచేత అది సంతోషమైయున్నది. ఆయన మార్గములు జీవ నియమమైయున్నది (1 కొరింథీ. 9:21). ప్రస్తుత ప్రణాళికలోని మన విజయములేక ఓటమి తీర్పుదినమునందు దేవుని చేత చర్చించబడుతుంది. ఇప్పటి మన వ్యూహము దేవుని వాక్యముతో సరిపోయినట్లయిన, అప్పుడు సమస్తము క్రమముగా జరుగును. మనము సంతోషముగా నుండునది ఆయన యొక్క చిత్తమై యున్నది. మన చిత్తము కూడా అదేయైయున్నది, అయితే వాటిని తీర్చుకొనుటలో కొన్నిసార్లు యేసుతో విభేదింతుము.

మూడవ అంశము: తీర్పు, గృహనిర్వాహకుల కొరకు బహుమతి ప్రధానము చేయబడు దినము.

*ఎవని ప్రభువు వచ్చి, వాడు ఆలాగు చేయుచుండుట కనుగొనునో ఆ దాసుడు ధన్యుడు, అతడు తనకు కలిగినదాని యింతటిమీద వాని ఉంచునని మీతో నిజముగా చెప్పుచున్నాను. లూకా 12:43,44.*

రెండవ పాఠమునందు గృహనిర్వాహకత్వమును గూర్చి మరియు తీర్పును గూర్చి మనము ఇంతక్రితము చర్చించితిమి. అయితే, ఇక్కడ మనము తీర్పు యొక్క ఫలితములకు సంబంధించిన మన సహజకోరికలను మనము గమనించవలయును. మన ప్రస్తుత సహజకోరికలకు సంబంధించి "మహిమ" మరియు "దేవునితో నిత్య త్వము" అను పదముల యొక్క అర్థము యేమైయున్నదో మనము గమనించ వల యును. ఇక్కడ మనము ఘనత స్థానమును సాధించుటకు వెదకు సహజ కోరికను గూర్చి మాట్లాడు కొందుము మరియు అప్పుడు దానియందు దేవునిచే అంగీకరించ బడుదుము మన సహజకోరికైన భద్రతను తీర్చుకొందుము.

దేవుని కొర్కైన మన గృహనిర్వాహకత్వము ఈ సహజకోరికలను తృప్తిపరచుటకు ఒక కార్యక్రమముతో కూడియున్నది. అందుచేత, తీర్పు యొక్క ఫలితకారకము విశ్వాసులైన క్రైస్తవులకు సంపూర్ణమైన తృప్తిని అందించవలెను. తీర్పు విశ్వాసముగల గృహనిర్వాహకులైన వారియొక్క సహజ కోరికలను తృప్తిపరచుటను అందించును. అది లూకా 12వ అధ్యాయము 44వ వచనమునందు యేసు చెప్పు మార్గమైయున్నది. అది యేమిటనగా, ఆ సహజకోరికలు మనలో అప్పుడును వుండును. భౌతిక మరణము మనలోవున్న సహజకోరికలలో రెంటిని తొలగించును. పరలోకమునందు ఉన్న ప్రజలు లైంగికవాంఛ మరియు ఆకలిదప్పిక అను సహజకోరికలను కలిగి యుండరు.

*భోజన పదార్థములు కడుపునకును కడుపు భోజనపదార్థములకును నియమింపబడి యున్నవి దేవుడు వాటిని నాశనము చేయును. 1 కొరింథీ. 6:13*

*పునరుత్థానమందు ఎవరును పెండ్లిచేసికొనరు, పెండ్లికియ్యబడరు వారు పరలోక మందున్న దూతలవలె ఉందురు. మత్తయి 22:30.*

నరకమునకు వెళ్ళు వారి యొక్క పునరుత్థాన శరీరమును గూర్చిన సమాచారము మనకు లేదు. వారు మరణించినప్పుడు వారి శరీరములు ప్రసంగి 12:7 ప్రకారము మంటికి తిరిగి వెళ్ళునని మనము యెరుగుదుము. యోహాను 5:29 ప్రకారము వారు తీర్పుకొర్కైన పునరుత్థానమును కలిగియున్నారని మనము యెరుగుదుము. యేసు ఇంకను రాకపోయినట్లయిన మొదటిగా ఈ

రెండు సంగతులు క్రైస్తవులకు కూడా సంభవించును. ఇంతటితో అక్రమముగా ప్రవర్తించు ప్రజలను గూర్చి వారు నరకమునకు వెళ్ళుదురనునది తప్ప మిగిలిన సమాచారము ఆపబడినది. అపొస్తలుడైన పౌలు 1 కొరింథీ. 15:35-54 నందు విశ్వాసులైన క్రైస్తవుల యొక్క పునరుత్థాన శరీరమును నిర్వచించెను. అయితే తాము మరణించునప్పుడు క్రీస్తు ఆత్మతో సహవాసము కలిగివుండని క్రైస్తవులను గూర్చి యేమియు తెలుపలేదు (రోమా 8:10,11).

ఆకలిదప్పిక మరియు లైంగికవాంఛ అను సహజకోరికలు బాహ్యవ్యక్తితో కూడి యున్నవి. మరియు ఈ భౌతిక లోకమునందు మనకొరకు దేవుడు చేసిన యేర్పాటుతో కూడియున్నవి అందుచేత, బాహ్యవ్యక్తి మార్పుచెందుచున్న ప్రక్రియ క్రమములో ఇవి అన్నియు తీసివేయబడుట సహజమైయున్నవి (2 కొరింథీ. 4:16-18). మనభౌతిక మరణము మరియు పునరుత్థానము నందు మార్పు సంభవించును.

సాధన, సాంఘిక అంగీకారము మరియు భద్రతతో కూడిన సహజకోరికలు ఈ మార్పు చెందునప్పుడును మనతో కూడా ఖచ్చితముగానుండును. అట్లు కాకపోతే మనము ఆత్మీయాభివృద్ధి చెందవలెనను ఉద్దేశము, పరలోకమును గూర్చిన నిరీక్షణ అర్థరహితమై యుండును. పరలోకమునందలి మన స్థానము ఇప్పుడు మనలను ముందుకు పోవునట్లు నెట్టుటకు ప్రేరేపించునట్లు పనిచేయుచున్నది. ఫిలిప్పీ. 3:20,21 చూడుము. ఇది సరియైన ఆలోచనా దృక్పథమ యినట్లయితే అప్పుడు మన పునరు త్థానము తరువాత వుండు కొన్ని ప్రస్తుత మన సహజ కోరికలను తృప్తిపరచుకొను కార్యక్రమము అందుబాటులో వుండును. తీర్పుదినము నందలి సంఘటనలు ఈ తృప్తిని అందించును-లేకపోతే మనము తీర్పు నుండి సంతోషముగా వెళ్ళము. తీర్పు నందు విఫలము చెందిన వారు నిత్యము తృప్తిపరచబడని సహజ కోరికలతో వెళ్లి పోవుదురు, అందుచేత పండ్లు కొరుకుటయు మరియు యేడ్చుటయు వుండును.

తీర్పు తరువాత యేసు అనేక కుమారులను మహిమకు తెచ్చును (హెబ్రీ. 2:10). ఈ మహిమ దేవునితో మరియు పరలోక సైన్య సమూహముతో సాంఘికముగా అంగీకరించబడుట యొక్క ఫలితమైయున్నది. అదేవిధముగా ఇది నిత్యత్వపు కుమారత్వము యొక్క స్థానమును సాధించిన దాని ఫలితమైయున్నది కూడాను. పరలోకమునందు నిత్యత్వము భద్రత కొరకైన మన సహజకోరిక తృప్తిపరచబడును. రక్షణ అనగా మానవుని ఆత్మ యొక్క భద్రతైయున్నది (హెబ్రీ. 1:14). మన సహజకోరికలు గతించిపోవు. ఫలితముగా, ఎల్లప్పుడు అనగా నిత్యము అను పద్ధతిపై అవి తృప్తిపరచ బడును, యేసు ఈలాగు చెప్పెను, "ఎవని ప్రభువు వచ్చి, వాడు ఆలాగు చేయు చుండుట కనుగొనునో ఆ దాసుడు ధన్యుడు (సంతోషభరితుడు)" (లూకా 12:43).

మన పాఠమునందలి ఉపమానముల నుండి నాల్గవ అంశమును మనము ఇప్పుడు చేపట్టుదుము. దాని తరువాత, మన సొంత తీర్పు యొక్క అనేక భాగములను గూర్చిన యేక దృశ్యమును సాధించు ప్రయత్నములో ఈ నాలుగు అంశములను మనము జతచేయుదుము. జ్ఞప్తించు కొనుము, ఆ దినమును గూర్చిన మెరుగైన దృక్పథము, మనము సిద్ధపడితి మని సరియైనదిగా మనము చెప్పగలుగునదైయున్నది. మనము మెలకువగా వుండ వలసిన దానిపట్ల మనము మెలకువగా నుండవలసిన వారమై యున్నాము.

ఈ అంశము మన పాఠ్యభాగమునందు పేర్కొన్న ఈ క్రింది లేఖనభాగమునందు చూడగలము.

*తన యజమానుని చిత్తమెరిగి యుండియు సిద్ధపడక, అతని చిత్తము చొప్పున జరిగింపక ఉండు దాసునికి అనేకమైన దెబ్బలు తగులును. అయితే తెలియక దెబ్బలకు తగిన పనులు చేసినవానికి కొద్ది దెబ్బలే తగులును. ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద యెక్కువగా తీయజూతురు మనుష్యులు ఎవనికి ఎక్కువగా అప్పగింతురో వానియొద్ద ఎక్కువగా అడుగుదురు.*

*లూకా 12:47,48.*

ఇది దేవుని గృహనిర్వాహకుల యొక్క తీర్పుకొరకైన సమీకరణమును మరొక రీతిగా చెప్పుటైయున్నది. రెండవ పాఠము నుండి తీర్పును లెక్కించుట కొరకైన సూత్రమును జ్ఞప్తించుకొనుము: సొంత సామర్థ్యము + తలాంతు = సంపాద్యము (OA + T = G). "అనేక దెబ్బలు," రెండు తలాంతులు గల గృహనిర్వాహకునికంటే ఐదు తలాంతులు గలవానియొద్ద నుండి ఎక్కువ ఆశించినట్లు, తీర్పుకొరకై సంపాద్య మును సంపాదించని వారికొరకు అలంకారరీతిలో చెప్పబడియున్నది. 1 కొరింథి 3:12-15 పరిగణింపుము. అదేరీతిగా, "కొద్దిదెబ్బలు" సొంత సామర్థ్యము చొప్పున ఒక్క తలాంతును పొందిన గృహనిర్వాహకుని యొక్క అత్యంత అశ్రద్ధగల వానియొక్క తీర్పును అలంకారరీతిగా చెప్పెను.

వాస్తవానికి, ఈ లేఖనభాగములు పరలోకమునందు ఎక్కువైన మరియు తక్కువైన బహుమతుల ప్రదానమను అంశమును తెరచును. పరలోకము నందు ఎక్కువ మరియు తక్కువైన బహుమతి ప్రధానములు వుండిన ట్లయితే, నరకమునందు వుండు వారికొరకు ఎక్కువ మరియు తక్కువైన శిక్షవుండునని మనము ఊహించ గలము. ఈ రెండు సందర్భములలోను, ఇప్పుడు మనము ఈ అంశమును చర్చించుట కంటే ఈ రెండు స్థలములను గూర్చి మరింత యెక్కువగా అర్థము చేసుకొన అవసరత గలవారమైయున్నాము. అవి ఉన్నట్లయిన, పరలోకమునందు మరియు నరకము నందు వివిధ స్థాయిలను అర్థము చేసుకొనుటకు నిత్యత్వమునందు జరుగుచు నుండు కార్యక్రమమును మనము అర్థము చేసుకొనవలసిన వారమైయున్నాము.

పరలోకమునందు పరిశుద్ధుల కొరకై నిర్వర్తించబడుచున్న కార్యక్రమమును దేవుడు కలిగియున్నాడు అని భావించుట హేతుబద్ధమైయున్నది. అదేవిధముగా నరకమునందును నిర్వర్తించబడుచున్న కార్యక్రమము ఒకటి వుండునని ఖచ్చితముగా మనము చెప్పవచ్చును. ఆయన

పరలోకమందు వుండును అనునది తప్ప, ఈ రెండు ప్రదేశములయందు జరుగుచున్న పనిని గూర్చి అధిక సమాచారము దేవుడు మనకు తెలుపలేదు. ఆయన నరకమునందు వుండడు. ఇది మనమెక్కడ ఉండవలెనో మనకు తెలియజేయుచున్నది.

ఇప్పుడు మనము యేమి నేర్చుకొన్నామో చూచుటకు ఈ నాలుగు అంశములను మిళితము చేయుదము. ఈ ఉపమానములయందు విశ్వాసముగల దాసుల యొక్క బహుమతులనన్నింటిని యేకము చేయుటకు ఉపయోగించిన ముఖ్యమైన పదము "ధన్యుడు." మన పాఠమునందలి నాలుగు అంశములు మనకు ధన్యకరమైయున్నవి. అవి మనలను సంతోషపెట్టును.

మొదటి అంశము: యేసు వచ్చునప్పుడు ఆయన మనకు ఒక ఒకరీతిగా సేవ చేయును. రెండవ అంశము: ఆయన ఎప్పుడు వచ్చునో మనము యెరుగము అనునది ప్రాముఖ్యమైయున్నది. మూడవ అంశము: దేవడలా నిర్ణయిస్తే తీర్పు మనకు స్వాస్థ్యమును ఇచ్చును. మనము ఇప్పుడు వెదకుచుండిన దానిని మనము పొందుదుము (రోమా 2:7,10). దేవుని యొక్క స్వాస్థ్యములయందు భాగము పంచు కొనుటకు మనము అనుమతించ బడుదుము. మనము సంతోషముగా నుందుము.

చివరి అంశము తీర్పు కృపా సమీకరణముతో కూడి యున్నది: సొంత సామర్థ్యము + తలాంతు = సంపాద్యము! (OA + T = G!) తీర్పు నందలి బహు మానములను గూర్చి సముచితమైన రీతిలో అర్థము చేసుకొనుటకు, దేవుడుమనలను సృజించిన రీతిని మనము అంగీకరించవలయును. అదేవిధముగా తీర్పు తరువాత విశ్వాసులైన ప్రజలు ఆనందముగా నుందురను అంశమును కూడా మనము అంగీ కరించవలెను. అందుచేత, తీర్పు దినమునందలి బహుమానములను అర్థము చేసి కొనుటకు, ఇప్పుడు మనకు నిజమైన సంతోషమును అందించు దానిని గూర్చిమనము తీవ్రముగా ఆలోచించవలెను. దేవుడు ఇచ్చిన మన సహజ కోరికలన్నిటి యందు మనము తృప్తికలిగియున్నప్పుడు, మనము సంతోషముగా నున్నామనునది కాదందుమా? ఇప్పుడు మనలోని ప్రతివారు తమ సహజకోరికలను తృప్తిపరచుకొనుటకు యేదోఒక కార్యక్రమమును ఎంపికచేసుకొనిరి. తీర్పుదినము నందు ఇప్పుడు మనము ఎంచు కొనిన కార్యక్రమము దేవునికి అంగీకార యోగ్యమైనదో, కాదో మనము కనుగొందుము.

మన సహజకోరికలను తృప్తిపరచుకొనుటకు మనము ఉపయోగించు పద్ధతులు మన శీలమును మరియు వ్యక్తిత్వమును రూపొందించును. మనము మనయొక్క కార్యక్రమముగా దేవుని యొక్క కార్యక్రమమును ఎంచుకొనినట్లయితే మనము ఇంత క్రితమే గొప్పతృప్తిని అనుభవించియున్నాము. మనము ఆరోగ్యకరమైన భావోద్రేకముల వైఖరులను వృద్ధిచేసుకొనియున్నాము. మనము యేసు కొండమీద ప్రసంగమునందు బోధించిన లక్షణములు గల వారమవుదుము. మన లక్ష్యముగా దేవునితో కుమారత్వ మును మనము ఎంచుకొనినట్లయిన మనము బలమైన శీలమును కలిగియుందుము. మన విలువ పద్ధతి ఇప్పుడు దేవుని కుమారులముగా లేదా కుమార్తెలముగా మన గుర్తింపు పై ఆధారపడియుండును (గలతీ 4:4-6; రోమా 8:16). ఈ లక్ష్యమునందలి మన విశ్వాసము మన జీవితమునందలి సవాలులను అంగీకరించు టకు మనలను శక్తిమంతులుగా చేయును, మరియు వారితో సమానులుగా అవుదుము - ఇది మన శీలమును వృద్ధిచేసెను. శోధనలయందు క్రమశిక్షణ సక్రమమైన దేవుని కుమారులను వృద్ధిపరచును (హెబ్రీ. 12:8). మన సహజ కోరికలను తృప్తిపరచుకొనుటకు మనము వెదకుచుండగా మన జీవితమునందు కొనసాగించు శీలము శక్తిగల ఆధారమైయున్నది.

యేసుక్రీస్తు తప్ప మరెవ్వరును "సంపూర్ణమైన దేవుని కుమారత్వ శీలమును" కలిగియుండలేదు. ఈ జీవితమునందు యే ఒక్కరును దానిని సాధించలేరు. అయితే విశ్వాసులైన దేవుని దాసులందరు ఆ లక్ష్యము వైపునకు ఒంటరిగా కదులుచున్నారు. ఎప్పుడు మనము ఆ లక్ష్యము యొక్క హద్దును దాటుదుమో మనకు తెలియదు. లక్ష్యము యొక్క హద్దు గీత యెక్కడ గీచెనో దేవుడు మనకు చెప్పలేదు గనుక మనకు తెలియదు. యేసు మనలను తీర్పు తీర్చుచున్నది ప్రత్యేకమైనదైయున్నది గనుక మనము తెలసికొనవలెనని ఆయన కోరుటలేదు. ఒక దినమున మనము మన భౌతిక మరణ గీతను దాటుదుము. అది మన జీవితములలో మరొక దినమై యుండును. అప్పుడు, ఒక్కసారిగా, మనము న్యాయాధిపతి యెదుట నుందుము.మన జీవితములలో ప్రతిదినము సంభవించినవాటిని గూర్చి ఆయన మనతో సంభాషించుచు నుండును. గ్రంథములు తెరువబడును. ప్రకటన 20:12 చూడుము.

ఇక్కడ గమనించవలసిన అంశము యేమైయున్నదనగా, కళాశాల యందు స్నాతకోత్సవ కార్యక్రమమునకు పనిజేసినట్లు తీర్పు దినము కొరకు పనిచేయలేము. కళాశాల ఒక విద్యార్థికి పట్టా ప్రధానము చేయుటకు ఒక నిర్ణీతమైన స్థాయికి విద్యార్థిని తీసుకొని వచ్చును. దేవుని యొక్క కార్యక్రమము కుమారత్వమైయున్నది మరియు పట్టా ప్రధానము చేయబడుదినము యే దినమైనకావచ్చును. మనము కొన్ని అంశములను సాధించితిమనునది ప్రాముఖ్యము కాదు. మనము మన యజమానునిగా ఎవరిని ఎంచుకొంటిమో అనునది ప్రాముఖ్యమై యున్నది. మన సహజకోరికలను తృప్తిపరచుకొనుటకు ఆయన కార్యక్రమమును ఎంచుకొనుట ప్రాముఖ్యమైయున్నది. తీర్పు యేమైయుండునో అని మనము జాగ్రత్తగా నుండవలెను. ఒకవేళ ఆయన ఈరోజు వస్తే, ఆయనపట్ల మనము విశ్వాసము కలిగియున్నామని మనలను ఆయన కనుగొనునా? మన కొరకైన ఆయన లక్ష్యము వైపునకు కదులుచున్నామని ఆయన కనుగొనునా? అట్లయితే, మనము తీర్పునెదుర్కొనుటకు సిద్ధముగానున్నాము. అట్లుకాకపోతే, మనము అక్కడకు చేరుకొనకముందే మనము సమస్యలలో ఉన్నాము.

ముందు చెప్పబడిన ప్రశ్నలన్నింటి యొక్క సమాధానము - అవును, అయిన ట్లయిన, అప్పుడు మనము మన తీర్పునకు సిద్ధపడియున్నాము. శరీరములో మనము వున్నప్పుడు చేసిన మన క్రియలను గూర్చి ఒక చర్చనీయాంశమువున్నది. మన సొంత సామర్థ్యము నుండి సంపాద్యము కలిపి దేవుడు యిచ్చిన తలాంతులు చర్చించ బడవలెను. మనము ఇప్పుడు విశ్వాసముగల గృహనిర్వాహకులై యుండినట్లయిన సమస్తము సక్రమముగా వచ్చును. అప్పుడు మనము సంతోషించు రీతిలో మనకు యేసు బహుమానమునిచ్చును.

*అతడు నడుము కట్టుకొని వారిని భోజనపంక్తిని కూర్చుండబెట్టి, తానేవచ్చి వారికి ఉపచారము చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. లూకా 12:37.*

దీనంతటి అర్థము యేమైయున్నది? అనగా యేసు మనలను సంతోష పరచునని అర్థమైయున్నది. సాధన, సాంఘిక అంగీకారము మరియు భద్రత కొరకైన మన సహజకోరికలను తృప్తిపరచుటకు నిత్యత్వ కార్యక్రమమును ఆయన మనకు ఇచ్చెను. ఇది దేవుని రాజ్యమునందలి మన స్వాస్థ్యమైయున్నది. మెలకువగా వుండుడి!

*మీ నడుములు కట్టుకొని యుండుడి, మీ దీపములు వెలుగుచుండనియ్యుడి. లూకా 12:35*

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఈ పాఠమునందు పేర్కొన్న నాలుగు అంశములను పేర్కొనుము?
2. మనము ఫలితములతో సంతోషముగా నుండినట్లయిన తీర్పు మనకు యేమి అందించును?
3. దేవుడు ఎందుకు తీర్పుదినమును గూర్చిన సమయమును మనము తెలసి కోవాలని కోరుకోవడంలేదు?
4. మన ప్రస్తుత సహజకోరికలకు సంబంధించి నిత్యమహిమ అనగా అర్థము యేమై యున్నది?
5. మన మరణమునందు మరియు పునరుత్థానమునందు మనకు ఉండని రెండు సహజకోరికలను పేర్కొనుము?
6. అర్హులైన వారికొరకు తీర్పు యొక్క ప్రతిఫలమును నిర్వచించు ఒకే ఒక మంచి పదము యేమైయున్నది?
7. సొంత సామర్థ్యము + తలాంతులు = సంపాద్యము నాూ ం౯ా +: రెండవపాఠము నందలి తీర్పును గూర్చిన సమీకరణము లూకా 12:47,48తో సమన్వయము కలిగి యున్నదా? మీ యొక్క ఆలోచనలు దయచేసి పేర్కొనుము?
8. పరలోకమందును మరియు నరకమందును బహుమానములు మరియు శిక్షల స్థాయిలోని వ్యత్యాసమును గూర్చి చర్చించకుండా యేది ఆటకంపరచును?
9. ఈ పాఠమునందలి నాలుగు అంశములకు సంబంధించి తీర్పును వర్ణించుము.
10. మన సహజకోరికలను తృప్తిపరచుకొనుటకు మనము ఎంపికచేసుకొనిన కార్యక్రమము తీర్పునందు దేవునికి అంగీకారమై యుండునని ఎట్లు మనము యెరుగుదురు?
11. ఒక కళాశాలయందలి పట్టా ప్రధానముకంటే తీర్పు ఎట్లు భిన్నమైనది?
12. మన వ్యక్తిత్వము మరియు శీలము కాకుండ మరి యే యితర సంగతులు తీర్పునందు చర్చించబడును?